సంపుటి: 1 | సంచిక: 199 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శుక్రవారం, 17 ఫిబ్రవరి 2023

Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# పంజాబ్‌లోనూ 'తెలంగాణ మోడల్' అభివృద్ధి

## కొండపోచమ్మ సాగర్‌ను సందర్శించిన పంజాబ్ సీఎం

## తెలంగాణ నీటి పారుదల అద్భుతమని ప్రకటన

సిద్ధిపేట,ఫిబ్రవరి16 (యదార్థవాది) నీటి పారుదల రంగంలో తెలంగాణ మోడల్‌గా ఉందని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అన్నారు. రాష్ట్రంలో నీటిపారుదల విధానాన్ని పంజాబ్‌లో కూడా అమలు చేస్తామన్నారు. సిద్దిపేట జిల్లా పర్యటనలో భాగంగా మర్కుక్ పంపు హౌజ్‌ను, కొండపోచమ్మ సాగర్‌ను సీఎం భగవంత్ మాన్ పరిశీలించారు. తెలంగాణలోని అన్ని వనరులు పంజాబ్‌లోనూ ఉన్నాయన్నారు. అక్కడ కూడా సాంకేతికను ఉపయోగించుకుంటున్నామని చెప్పారు. తెలంగాణలో కాల్వల ద్వారా పంటలు పండిరచడంపై హర్షం వ్యక్తం చేశారు. పంజాబ్‌లో బావులుగజ్వేల్ పాండవుల చెరువు, నర్సన్నపేట చెక్‌డ్యామ్‌లను పరిశీలిస్తున్నారు. అనంతరం హైదరాబాద్‌కి తిరిగి పయనమవుతారు., బోర్లతోనే పంటలు ఎక్కువగా పండుతాయన్నారు. పంజాబ్‌లోనూ కాల్వలను నిర్మించి వ్యవసాయానికి సాగునీరు అందిస్తామన్నారు. దేశ వ్యాప్తంగా రైతులు అనేక సమస్యలతో బాధపడుతున్నారని సీఎం భగవంత్ మాన్ తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి అన్నదాతలు ఢల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నాలు కూడా నిర్వహించారని గుర్తు చేశారు. రైతులు పండిరచిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. అయినా 80 శాతం మంది వ్యవసాయమే చేస్తున్నారని, రైతుల సమస్యలు తీర్చాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ పర్యటనకు వచ్చిన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్ మాన్ సిద్ధిపేట జిల్లాలో పర్యటించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపోచమ్మ సాగర్‌ను పరిశీలించారు. ప్రాజెక్టు వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. కాళేశ్వరం నుంచి 618 మీటర్ల ఎత్తులో కొండపోచమ్మ సాగర్ ఉన్నదని, 15 టీఎంసీల సామర్థ్యంతో ఈ రిజర్వాయర్‌ను ప్రభుత్వం నిర్మించిందని తెలిపారు. ఇది 2,85,280 ఎకరాలకు సాగునీరు అందిస్తుందని వివరించారు. అనంతరం కొండపోచమ్మ సాగర్ పంప్ హౌస్‌ను, తొగుటలోని మల్లన్న సాగర్ ప్రాజెక్టును సీఎం భగవంత్‌సింగ్ మాన్ సందర్శించారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి గురించి తెలుసుకున్న ఆయన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌తోపాటు సాగర్‌తోపాటు గజ్వేల్ పాండవుల చెరువు, నర్సన్నపేట చెక్‌డ్యామ్‌లను పరిశీలిస్తున్నారు. అనంతరం హైదరాబాద్‌కి తిరిగి పయనమవుతారు.

# ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షుడు కన్నా రాజీనామా

- జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు లేఖ
- టీడీపీ లేదా జనసేనలోకి వెళ్లే అవకాశం
- జీవీఎల్‌తో విభేదాలు..
- సోము వీర్రాజు నాయకత్వంలో పని చేయడం ఇష్టం లేదన్న కన్నా



గుంటూరు,ఫిబ్రవరి16 (యదార్థవాది) ఎపి బీజేపీకి మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ రాజీనామా చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు కన్నా రాజీనామా లేఖను పంపారు. అనుచరులతో కలిసి బీజేపీకి కన్నా మూకుమ్మడిగా రాజీనామా చేశారు. రాష్ట్ర నాయకత్వం సరిగా లేకపోవడం వల్లే రాజీనామా చేస్తున్నట్లు కన్నా వెల్లడిరచారు. సోము వీర్రాజు నాయకత్వం సరిగా పనిచేయడం లేదని గత కొంతకాలంగా ఆరోపిస్తున్న కన్నా ఇప్పుడు అదే ఆరోపణలతో రాజీనామా చేశారు. గురువారం ఉదయం తన నివాసంలో ముఖ్య అనుచరులతో కన్నా సమావేశమయ్యారు. సమావేశం అనంతరం కన్నా రాజీనామాపై నిర్ణయం తీసుకున్నారు. కన్నా టీడీపీలో కానీ జన సేన పార్టీలోకి కానీ వెళ్లే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఏ పార్టీలో చేరేది చెప్పనప్పటికీ త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉందన్ని అనుచరులు చెబుతున్నారు. ఇటీవల కన్నా బీజేపీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. సోమవారం అమరావతిలో జరిగిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటనలో కన్నా పాల్గొనలేదు. ఆయన అనుచరులు కూడా కన్నా బాటలోనే పయనించారు. కన్నా గత కొంతకాలంగా పార్టీకి అంటీముట్టనట్లు ఉంటున్నారు. పార్టీ కార్యక్రమాల్లో కూడా పెద్దగా పాల్గొనడం లేదు. ఏపీ బీజేపీలో ఇద్దరు బీజేపీ నేతల మధ్య కాపు రిజర్వేషన్లు, వంగవీటి రంగా విషయంలో మాటకు మాట నడుస్తోంది. రాజ్యసభ సభ్యుడు జీవీఎల్‌కు, పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కన్నాకు మధ్య ఉన్న విభేదాలు బయట పడ్డాయి. కాపు రిజర్వేషన్ల అంశాన్ని, జిల్లాకు రంగా పేరు పెట్టాలన్న డిమాండ్‌ను ఈ మధ్య గట్టిగా వినిపిస్తున్నారు జీవీఎల్. ఆయన తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు కన్నా. జీవీఎల్ కాపులకు ఏం చేశారని సన్మానాలు చేయించుకుంటున్నారో అర్థం కావడం లేదని విమర్శించారు. అంతర్గత విబేధాలతో కొనసాగలేక చివరకు కన్నా పార్టీని వీడారు. తాను సుదీర్ఘకాలం కాంగ్రెస్‌లో ఉన్నా మోడీపై నమ్మకంతో పార్టీలో చేరానని కన్నా అన్నారు. ఎక్కడ ఉన్నా కష్టపడి పనిచేశానని అన్నారు.




## కాంగ్రెస్‌కు 70 సీట్లు ఖాయం

- కోమటిరెడ్డి తప్పేం మాట్లాడలేదు
- మాణిక్ రావు ఠాక్రేతో జగ్గారెడ్డి భేటీ

# ఆది మహోత్సవ్ ప్రారంభం

- మేజర్ ధ్యాన్ చంద్ స్టేడియంలో నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్
- బిర్సా ముండా చిత్రపటానికి ప్రధాని నివాళులు




న్యూఢిల్లీ, ఫిబ్రవరి16 (యదార్థవాది) :ఢల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో మెగా నేషనల్ ట్రైబల్ ఫెస్టివల్ 'ఆది మహోత్సవ్'ను ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన స్వాతంత్ర్య సమర యోధుడు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గిరిజన ఉత్పత్తుల స్టాల్స్‌ను పరిశీలించారు. ఆది మహోత్సవ్‌లో గిరిజనుల వారసత్వాన్ని ఒకే వేదికపై 200 స్టాళ్లలో ప్రదర్శిస్తున్నారు. సుమారు 1000 మంది గిరిజన కళాకారులు ఈ మహోత్సవంలో పాల్గొంటు న్నారు. 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా జరుపుకుంటున్నందున చేనేత, కుండలు, హస్తకళలు, ఆభరణాలు వంటి సాధారణ ఆకర్షణలతో పాటు, గిరిజనులు పండిరచే ప్రత్యేక అన్నాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 16 నుంచి 27 వరకు ఆది మహోత్సవ్ జరగనుంది.



## మెజారిటీ రాకపోతే బిజెపి ఎమ్మెల్యేలను కొంటాం

- త్రిపురలో తొలి విడత పోలింగ్
- విజయం తమదే అన్న తిప్రమోత చీఫ్ ప్రద్యోత్ సంచలన వ్యాఖ్యలు

2 లో..




## కేంద్రం నోటీసులకు రాహుల్ వివరణ

- ఆదాని అంశంలో ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని బిజెపి ఫిర్యాదు
- తన వ్యాఖ్యలను సమర్థించుకున్న రాహుల్
- లోక్‌సభ సెక్రటేరియట్‌కు సమాధానం

## ఆర్థిక వ్యవస్థపై జోకులొద్దు




- కేసీఆర్ కు కేంద్రం మంత్రి నిర్మల కౌంటర్
- ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ ఓ జోక్ అన్న కేసీఆర్
- గణాంకాలు చూసి మాట్లాడాలన్న నిర్మల

## అన్నను చంపేసిన తమ్ముడు

- రామడుగు మండలంలో దారుణం
- అప్పు విషయమై అన్నదమ్ముల మధ్య తీవ్ర వాగ్వాదం




## బైక్‌పై చిన్నారి మృతదేహం తరలింపు

- 20 కిలోమీటర్లు ప్రయాణం చేసిన తల్లిదండ్రులు
- జగన్ క్షమాపణలు చెప్పాలని పవన్ కళ్యాణ్ డిమాండ్
- మృతదేహాన్ని తరలించేందుకు అంబులెన్స్ నిరాకరణ






## డబ్బుల కోసం కమ్యూనిస్టులు అమ్ముడు పోతున్నారు

- కోర్టులు మొట్టికాయలు వేసినా కేసీఆర్ మారడం లేదు
- కొండగట్టుకు నిధుల మంజూరు పై కోర్టుకు వెళ్తాను
- కెసిఆర్ తీరుపై మండిపడ్డ కెఎ పాల్

2లో..

**తిరుపతి, ఫిబ్రవరి 16 (యదార్థవాది):** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (యన్.హెచ్.ఆర్.సి) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తిరుపతి పట్టణానికి చెందిన జమునా రాణిని నియమిస్తూ ఆసంస్థ వ్యవస్థాపక నేషనల్ చైర్మన్ డాక్టర్ పైడి అంకయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్ చేతుల మీదదుగా నియామక పత్రం జమునా రాణి కి అందజేశారు.ఈ సందర్బముగా జమునా రాణి మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి నాకు ఈ పదవి ఇచ్చినందుకు ఎక్కడ మానవ హక్కులు ఉల్లంగణ జరిగినను వెంటనే స్పందిస్తానని,తన దృష్టికి వచ్చిన సమస్యలను తమ బృదం తో కలిపి వెంటనే పరిష్కారనిమిత్తం ప్రయత్నాలు చేస్తానని,ఈ సందర్బముగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతి సభ్యుడికి ధన్యవాదాలు తెలియజేశారు.

## జగనన్న ఇళ్ళను.. వేగవంతంగా పూర్తి చేయండి

### తిరుపతి మున్సిపల్ కమిషనర్ అనుపమ అంజలి



**తిరుపతి, ఫిబ్రవరి 16 (యదార్థవాది) :** జగనన్న ఇళ్ళ నిర్మాణాలు మొదటి దశ పనుల్లో భాగంగా పూర్తి చేసిన వాటిని ఉగాధి నాటికి గృహప్రవేశాలకు సిద్దం చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. తిరుపతిలో మునిసిపల్ పరిధిలో నివాసం వుంటూ అర్హులైన ప్రజలకు కేటాయించిన లే అవుట్లలో ఒకటైన వడమాలపేట మండలం కల్లూరు వద్ద నిర్మిస్తున్న జగనన్న ఇళ్ళ నిర్మాణాలను గురువారం కమిషనర్ అనుపమ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులతో మాట్లాడుతూ ఉగాదికి ప్రారంభంకానున్న గృహ ప్రవేశాలకు వీలైనన్ని గృహాలను సిద్దం చేయాలని ఆదేశాలు జారీ చేసారు. అనుకున్న సమయంలోపు నిర్మాణాలు పూర్తి అయ్యేందుకు కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకొని పనులను కొనసాగించాలని మునిసిపల్ ఇంజనీరింగ్,హౌసింగ్ అధికారులకు సూచనలు జారీ చేసారు. కల్లూరులే అవుట్లో 8 గంటలు మాత్రమే కరెంట్ సరఫరా వుండడంతో పనులకు ఆటంకం కలుగుతున్నదని అధికారులు చెప్పడంతో త్రీఫేజ్ లైన్ తీసుకునేందుకు విధ్యుత్ అధికారులకు వెంటనే లెటర్‌పెట్టమని చెబుతూ ఆ అధికారులతో మాట్లాడిసమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామి రెడ్డి, హౌసింగ్ పి.డి వెంకటేశ్వరరావు, హౌసింగ్ డిఈ మోహన్ రావు, అమ్నెటి సెక్రటీరీలు పాల్గొన్నారు.

## పట్టభద్రుల అభ్యర్థి జైపాల్ ను గెలిపించండి

### అమ్ ఆద్మీ పార్టీ విజ్ఞప్తి



**తిరుపతి, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** తూర్పు రాయలసీమ, చిత్తూరు,నెల్లూరు, ప్రకాశం,ఉమ్మడి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తమ అమ్ ఆద్మీ పార్టీ తరపున అప్పంగారి జైపాల్ ను అఖండ మెజారిటీతో పట్టభద్రులంతా గెలిపించాలంటూ ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి పిలుపునిచ్చారు, ప్రెస్ క్లబ్ లో గురువారం తిరుపతి జిల్లా కన్వీనర్ నీరు గట్టు నగేష్, సహాయ కార్యదర్శి కోడి వాక చందులతో కలిసి మీడియాతో చలపతి మాట్లాడుతూ ఏపీలో అమాద్మీ పార్టీ వస్తే రాష్ట్రంలోని సమస్యలను చీపురుతో తమ ఆదర్శ ముఖ్యమంత్రి అరవింద్ క్రేజీ వాల్ అవినీతి రహిత పాలను చేస్తూ ప్రజా సమస్యల్ని శుభ్రంచేస్తారని కొనియాడారు. తమ అభ్యర్థి జైపాల్‌కు ఆమ్ ఆద్మీ పార్టీ అంటే ప్రాణ మన్నారు. ప్రజాసేవలో జైపాల్ ముందుంటారని అందుకే తమ పార్టీ తరపున ఆయనను అభ్యర్థిగా ఎంపికచేశారన్నారు.ఈ విలేకరుల సమావేశంలో పార్టీనాయకులు తిరుపతిజిల్లాకార్యదర్శి రాజేష్‌రాయల్ నియోజకవర్గ కన్వీనర్ జయకుమార్, యూత్ కన్వీనర్ సూర్య ప్రకాష్, చంద్రగిరి నియోజకవర్గ నాయకులు కిరణ్ కుమార్, సురేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ కళాశాల విద్యార్థినుల భరత నాట్యం



**తిరుపతి, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** శ్రీకపిలేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద గురువారం నిర్వహించిన సంగీత, నృత్య కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల, నాదస్వరం పాఠశాల, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 నుండి రాత్రి 9 గంటల వరకు ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముందుగా హరికథ పారాయణం జరిగింది. అనంతరం ఎస్వీ నాదస్వర పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.మునిరత్నం బృందం నాదస్వరం, ఇ.నాగరాజు బృందం డోలు వాయిద్యాలతో మంగళధ్వని వినిపించారు. అదేవిధంగా కళాశాల అధ్యాపకులు రవి సుబ్రహ్మణ్యం నృత్య పర్యవేక్షణలో విద్యార్థినులు చక్కగా భరతనాట్యాన్ని ప్రదర్శించారు. ఇందులో మహాగణపతి, శివ పంచాక్షరి, తంబూరి మీటెదవ, దేవి స్తుతి, శివాష్టకం, తందనాన, అయిగిరి నందిని తదితర కీర్తనలకు చక్కగా నృత్యం చేశారు. అంతకుముందు మృదంగంపై సుధాకర్, వీణపై శ్రీవాణి, ఘటంపై శంకర్, కీబోర్డ్ పై జాయ్, తబలాపై నటరాజ ప్రదర్శించిన వాయిద్య విన్యాసం భక్తులను ఆకట్టుకుంది.

కెసిఆర్ మారుస్తున్నారని ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పేర్కొన్నారు. ఇంగ్లీష్ మీడియం విద్య బోధనతో డిజిటల్ విద్యను అందించే విధంగా మన ఊరు మన బడి కార్యక్రమంతో నూతన భవనాలు తరగతి గదులను ఎమ్మెల్యే రెడ్యానాయక్ గురువారం మండలంలోని వెన్నారం చిలుకోడు గ్రామాలలోని మండల ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించారు, చిలుకోడులో మినీ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు, తొడేల గూడెం లోని సుబ్రహ్మణ్య స్వామి గుడి నిర్మాణ స్థలాన్ని పరిశీలించి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం నాణ్యమైన విద్య అందిస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పంతో మన ఊరు మనబడి కార్యక్రమంతో పాఠశాలలను నూతన భవనాలు ఏర్పాటు చేసి సకల సౌకర్యాలతో కార్పోరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా అందించడం జరుగుతుందని అన్నారు, సంచలన



వ్యాఖ్యలు చేశారు. డోర్నకల్ నియోజకవర్గంలో ప్రజలు కష్టసుఖాలు తెలిపిన వ్యక్తిని నియోజకవర్గంలో పుట్టడం నా అదృష్టమని ప్రజలు ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఒకే నియోజకవర్గంలో గెలిపించారు. నాలాగా సేవ చేసే నాయకుడు ప్రజలకు సేవ చేసే నాయకుడు లేరు అని వచ్చే ఎన్నికల్లో నేను చేసే అభివృద్ధి పనులు చూసి ప్రజలు గెలిపిస్తారని, ధీమా వ్యక్తం

పోడిశెట్టి కమల రామనాథం, మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నున్న వెంకట రమణ, వెన్నారం సర్పంచ్ బోయినపల్లి వెంకన్న, చిలుకోడు సర్పంచ్ రాయల వెంకటేశ్వర్రావు, తోడేల గూడెం సర్పంచ్ పగడాల అంజయ్య, నాయకులు గొర్ల సత్తిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు బిక్షం రెడ్డి ఉపాధ్యక్షుడు శెట్టి వెంకన్న, మాజీ అధ్యక్షుడు రాయల వెంకటేశ్వరరావు, తెలబండ తండ సర్పంచ్ గుగులోత్ శ్రీను, పకీర తండ సర్పంచ్ గుగులోత్ సునీత, నూకల ఉపేందర్, షేక్ సుభాన్, కాడెం బాబు, కల్లెపుసతీష్ కుమార్ గౌడ్, దేశిని ఉపేందర్, బూరుగుపాడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొలిపాక వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుమారుడు కొలిపాక పుల్లారావును పరామర్శించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్.

## సంస్కృతి సాంప్రదాయాలతో.. ఆదర్శవంతమైన జీవితం

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



**కొత్తగూడెం, ఫిబ్రవరి 16 (యదార్థవాది) :** ప్రతివ్యక్తి ఆదర్శంగా జీవించేందుకు మన పూర్వికులు నాటి నుంచి వస్తున్న ఆచార, వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు దోహదపడతాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మి దేవిపల్లి మండల పరిధిలోని తెలగరామవరం గ్రామంలో శ్రీ సీతారామ, ముత్యాలమ్మ, బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం గురువారం కన్నుల పండువగా జరిగింది. గ్రామస్తుల, ఆలయ కమిటి ఆహ్వానంమేరకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ విభిన్న సంస్కృతులకు గ్రామాలు నిలయాలుగా నిలుస్తున్నాయని, నేర్పిన సంస్కృతి, సాంప్రదాయాలను ఆచరిస్తూనే అభినందనీయమన్నారు. భావితరాలను మన పూర్వీకులు అందించడం ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర భారతదేశంలో అన్ని కులాలు, మతాలు ఒకరినొకరు గౌరవించుకుంటూ ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి సాధిస్తుందని, విద్వేశాలు లేని సమాజం నిర్మించబడుతుందని పేర్కొన్నారు. ప్రజలను సన్మార్గంలో నడిపించేందుకు ఆధ్యాత్మికతవైపు, భక్తిమార్గంవైపు పయనించాలని తద్వారా మానవ సంబందాలు మెరుగుపడతాని పెద్దలు సూచించారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం గ్రామ, ఆలయ కమిటి ఆధ్వర్యంలో కూనంనేనిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు వై.శ్రీనివాసరెడ్డి, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య చేసిన నిందితుల అరెస్ట్

### ప్రియుడుతో కలిసి బావను హత్య చేసిన మరదలు



**డోర్నకల్, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** డోర్నకల్ శివాలయం వెనుక వైపు ఒక గుర్తుతెలియని మగ శవం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉన్నదని సమాచారం రాగా అట్టి విషయంపై అదే రోజు అనుమానాస్పద మృతిగా కేసుగా నమోదు చేసి పోస్ట్ మార్టమ్ ద్వారా తేలిన గాయాల వాళ్ళ, మృతుడిని ఎవరైనా చంపి ఉంటారనే దర్యాప్తు చేయడం జరిగినదని, డి.ఎస్.పి రమణబాబు తెలిపారు, గురువారం మున్సిపల్ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మృతుడి మీద ఉన్న బట్టలని( టీ-షర్ట్ ) క్రిస్టల్ పాలస్ ఫంక్షన్ హాల్ రాసి ఉండడంతో గూగుల్ ద్వారా సెర్చ్ చేసి దానిలో ఉన్న ఫోన్ నెంబర్ తీస్కొని వారితో మాట్లాడగా వారు డోర్నకల్ లోని సిగ్నల్తండాకు చెందిన బానోత్ జగన్ గత ఇరవై రోజుల నుండి పనుల్లోకి రావటం లేదని తెలుపగా దర్యాప్తులో అదే తండాకు చందిన సొంత మరదలు బానోతు సుభద్ర, ఆమె ప్రియుడు ఖమ్మం జిల్లా కారేపల్లికి చెందిన భూక్యా వీరన్న గత నాలుగు సంవత్సరాలుగా అక్రమ సంబంధం కొనసాగిస్తున్నారు. సుభద్ర మృతుడు బానోత్ జగన్ సొంత తమ్ముడి భార్య, కొద్దీ రోజులు మృతుడి జగన్‌తో అక్రమ సంబంధం ఉండేది. ఎప్పుడైతే సుభద్రకు భూక్యా వీరన్నతో నాలుగు సంవత్సరాల క్రితం అక్రమ సంబంధం ఏర్పడిందో అప్పటి నుండి ఆమె బానోత్ జగన్ ను దూరం పెట్టడం జరిగింది. వారి అక్రమ సంబంధం సాఫీగా జరగాలంటే జగన్ ను చంపితే కానీ వాళ్ళ అక్రమ సంబంధం కొనసాగదని భావించి ఎలాగైనాజగన్‌ను చంపాలని పథకంతో జగన్ కు మద్యం తాగించి నమ్మించి ఉరి చివరిలో ఉన్న శివాలయం దగ్గరకి తీస్కొని వెళ్లి ఇద్దరు కలిసి చంపి పక్కనే ఉన్న ఒక కాలువలో పడేసి శవం ఎవరికీ కనపడకుండా పైన ఆకులూ కప్పడం జరిగింది. కేవలం వారి అక్రమ సంబంధానికి సొంత బావ అడ్డు వస్తున్నడని పథకం ప్రకారం మృతుడిని హత్య చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. విలేకరుల సమావేశంలో సీఐ జూపల్లి వెంకటరత్నం, ఎస్సై రవికుమార్, కానిస్టేబుల్ సైదులు దస్తగిరి స్వాతి పాల్గొన్నారు.

## చండికా అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట



**పాలకుర్తి, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** జనగామ జిల్లా పాలకుర్తిలో చండికా అమ్మ వారి విగ్రహ ప్రతిష్టలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఉషా దయాకర్ రావు దంపతులు. పాల్గొన్న పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ప్రముఖులు నియోజక వర్గ కేంద్రం, ప్రముఖ పవిత్ర పుణ్య క్షేత్రం పాలకుర్తిలో గురువారం ఉదయం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సతీమణి ఉషా దయాకర్ రావు శ్రీశ్రీశ్రీ చండికా అమ్మవారి ప్రతిష్టలో భాగంగా జరిగిన గణపతి పూజ, పుణ్య వచనం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చండిక అమ్మవారి ప్రతిష్ట, రుద్రహోమ సహిత శత చండీ హోమం మహోత్సవం నిర్వహించారు. అనంతరం ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు శంకర్ నాయక్ పెద్ది సుదర్శన్ రెడ్డి నన్నపనేని నరేందర్ జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, కలెక్టర్ శివ లింగయ్య అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, డీసీపీ సీతారాం ఆర్డీవో కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ రామచంద్రయ్యా శర్మ, ప్రధాన అర్చకులు దేవగిరి రామన్న, కార్యనిర్వహణ అధికారి రజని కుమారి, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువులకు తోడ్పాటు అందించాలి



### కళాశాలల కోఆర్డినేటర్ జహీర్

**తాండూరు, ఫిబ్రవరి 16 (యదార్థవాది) :** విద్యార్థులకు క్రమశిక్షణతో ఉండే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని కళాశాలలో కోఆర్డినేటర్ జహీర్ వెల్లడించారు. ఉపాధ్యాయులు సూచించిన ప్రకారంగా ప్రణాళిక ఏర్పరచుకుని, సమయానుసారంగా ఏకాగ్రతతో విద్యార్థులు చదువుకుంటేనే ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులవుతారని, క్రమశిక్షణ అలవర్చుకుంటే ఉన్నత చదువులలో సైతం సునాయసంగా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులవుతారని సూచించారు. తాండూరు పట్టణ పరిధిలోని తెలంగాణ తాండూరు కొడంగల్ అల్పసంఖ్యాకుల గురుకుల బాలుర కళాశాలలో ప్రిన్సిపల్ ఇఫ్ఫత్ జహాన్ అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులతో, విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ప్రత్యేక అతిథిగా కళాశాలల కోఆర్డినేటర్ జహీర్ పాల్గొని మాట్లాడుతూ పరీక్షల సమయం వచ్చింది. కావున విద్యార్థులకు తల్లిదండ్రులు చీటికిమాటికి ఇంటికి తీసుకుపోవద్దని సూచించారు. ప్రిన్సిపల్ ఇఫ్ఫత్ జహాన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు పరంగా ఇక్కడ చక్కగా చూసుకుంటామని, తల్లితండ్రులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నలుపు రంగు ఫిల్మ్ ఉన్న కార్లపై కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు నింబోలి అడ్డా వద్ద గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అద్దాలకు నలుపు రంగు ఫిల్మ్ ఏర్పాటుచేసిన 18 కార్లను ట్రాఫిక్ పోలీసులు పట్టుకొని జరిమానాలు విధించి ఫిల్మ్ లను తొలగించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, ఎస్సై గంగాధర్, ఏఎస్ఐ శ్రీరామ్, సిబ్బంది పాల్గొన్నారు.

*–కాచిగూడ, ఫిబ్రవరి 16 (యదార్థవాది)*

## హమాలి యూనియన్ కార్యవర్గం



**గంభీరావుపేట, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట మండలం కేంద్రంలో కొత్తగా ఏఐటీయూసీ (ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్)ను జిల్లా కార్మిక హమాలీ సంఘం గౌరవ జిల్లా అధ్యక్షులు గుంటి వేణు,అధ్యక్షులు భుంపల్లీ భుమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె నరసన్న ఆధ్వర్యంలో ఏ ఐ టియుసి హామాలి యూనియన్ సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. గంభీరావుపేట ఏఐటీయూసీ అధ్యక్షులుగా అక్కపెల్లి రాములు, ఉపాధ్యక్షులుగా మద్దికుంట శీను, కార్యదర్శిగా శివ ప్రసాద్,క్యాషియర్ గా పెరింగారి శంకర్,ప్రచార కార్యదర్శిగా మంద రాజారాం లను ముప్పై మంది హామాలి కార్మికులతో నియమించడం జరిగింది.

## రేప్ కేసు నిందితుడి అరెస్ట్



**గార్ల, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** మండల వ్యాప్తంగా పలు కేసులలో ఉన్న వ్యక్తులు కోర్టు వాయిదాలకు తప్పనిసరిగా హాజరుకావాలని లేనిచో అరెస్టు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని గార్ల ఎస్సై భానోత్ వెంకన్న హెచ్చరించారు. గార్ల మండల పరిధిలోని గుడిసె తండా గ్రామానికి చెందిన భూక్యా నరేష్ 2017 వ సంవత్సరంలో రేప్ కేసు లో అరెస్టు చేయడం జరిగిందని గార్ల ఎస్సై బానోత్ వెంకన్న పేర్కొన్నారు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం రేప్ కేసులో నిందితుడిగా ఉన్న భూక్యా నరేష్ కోర్టుకు హాజరు కాకపోవడంతో అతనిపై మహబూబాబాద్ కోర్టు మెజిస్ట్రేట్ నాన్ బేలబుల్ వారెంట్ జారీ చేయడంతో మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు నరేష్ ను గురువారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచి జైలుకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు మండల వ్యాప్తంగా పలు కేసులు నమోదైన వ్యక్తులు కోర్టు వాయిదాలకు హాజరుకావాలని లేనిచో అరెస్టు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**గార్ల, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** పురుగుల మందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా గార్ల మండల పరిధిలోని కొత్త పోచారం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై భానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం గార్ల మండల పరిధిలోని కొత్త పోచారం గ్రామానికి చెందిన కుక్కల ఎల్లయ్య (52) గత రెండు సంవత్సరాల నుండి పక్షవాతానికి గురై బాధపడుతూ మనోవేదనతో జీవితంపై విరక్తి చెంది బుధవారం పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి చేరుకోగా కుటుంబ సభ్యులు హుటా హుటిన మెరుగైన చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మెరుగైన చికిత్స అందిస్తుండగా గురువారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో చికిత్స పొందుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందాడు. మృతుని కొడుకు కుక్కల కొండలరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గార్ల ఎస్ఐ బానోతు వెంకన్న కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

**అనంతగిరి, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** మండల పరిధిలో నీ పాలారం, పాలారం తండా, చనుపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ 100 కుటుంబాలు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారి కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు. చనుపల్లి ఉపసర్పంచి గరిడేపల్లి సైదులు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు జాయిన్ అయ్యారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించే నాయకుడు లేడని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు దిగజారి పోతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం లేని సమస్యతో సతమతమవుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గింజిపల్లి రమేష్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శ్రీనివాసరావు,ఎంపీటీసీ సంధ్య సైదులు, టిఆర్ఎస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, వెంపటివెంకటేశ్వర్లు,ఈదుల కృష్ణయ్య, మట్టపల్లి శ్రీనివాస్, కంటు నాగార్జున, పుల్లయ్య గౌడ్, వెంకన్న, ధన్వంత్ రెడ్డి, బిక్షం, సంపెట ఉపేందర్ సర్పంచులు,ఎంపిటిసిలు, టిఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జిఓ క్యాలెండర్ ఆవిష్కరణ

### తహసీల్దార్ నరేందర్, ఎంపిడిఓ నాగేందర్



**మదనాపురం, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** మదనాపురం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం టిఎన్జిఓఎస్ క్యాలెండర్, డైరీలను తహసీల్దార్ నరేందర్, ఎంపిడిఓ నాగేంద్రం స్థానిక అధికారులతో కలిసి ఆవిష్కరించారు.జిల్లా అధ్యక్షులు డిప్యూటీ తహసీల్దార్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం క్యాలెండర్, డైరీలను విడుదల చేసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టిఎన్జిఓఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్, గిర్ధావర్ భాస్కర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శాంతమ్మ,ఏపీఓ భాకర్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, టెక్నీకల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్ అభివృద్ధిపై కేటీఆర్ చర్చలు



**ముస్తాబాద్, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామ సర్పంచ్ తన్నీరు గౌతంరావు,తెలంగాణ రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును మర్యాద పూర్వకంగా గురువారం హైదరాబాదులో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ పోతుగల్ గ్రామంలోని ఎల్లమ్మ,పోచమ్మ దేవాలయం దగ్గరకు వెళ్లే రెండు రోడ్ల పనులను మంజూరు చేసినట్లు తెలియజేశారు.అలాగే పోతుగల్ గ్రామంలోని పలు అభివృద్ధి పనుల గురుంచి చర్చించారు.మంత్రి కూడా సానుకూలంగా స్పందించినట్టు సర్పంచ్ గౌతంరావు,అక్కరాజు శ్రీనివాస్ తెలియజేశారు.

## కల్యాణి లక్ష్మి చెక్కుల పంపిణీ



**అనంతగిరి, ఫిబ్రవరి 16 (యదార్థవాది) :** మండల పరిధిలోని పాలావరం తండా గ్రామంలో గురువారం కళ్యాణి లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పంపిణీ చేసి మాట్లాడారు.పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా లలిత శ్రీను బాబు మండల యూత్ ఉపాధ్యక్షుడు భూక్యా బోస్, మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు భూక్యా నాగరాజు,భూక్యా వెంకన్న, ధరవత్ రమేష్,మురళి,నవీన్, సాయి,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్లో కుక్కల దాడులు



**తూప్రాన్, ఫిబ్రవరి 16 (యదార్థవాది) :** తూప్రాన్ మున్సిపల్ 10 వ వార్డులో కుక్కల దాడి ముగ్గురిని తీవ్రంగా కరచి గాయపరిచాయి. మనో హరాబాద్ కు చెందిన ఇద్దరు మహిళలను తూప్రాన్ మున్సిపల్ 16 వార్డులో ఒక బాలుడిపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. చికిత్స నిమిత్తం వీరి ముగ్గురిని హైదరాబాద్ లోని ఆసుపత్రి తరలించారు. మున్సిపల్ లోని వివిధ వార్డుల్లో కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయని ఇదివరకు అధికారులతో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడంలేదని ఇకనైనా ప్రభుత్వ అధికారులు కుక్కలను నివారించాలని మున్సిపల్లోని పలువురు ప్రజలు పేర్కొన్నారు.



బెడ్ రూమ్లో సమస్యల పైన పలువురు మహిళలు తన బాధను విన్నవించారు. అతి త్వరలోనే బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమీర్ దృష్టికి తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని ఆమె తెలియజేశారు. మార్గమధ్యంలో మంగళ్ పాడ్ గ్రామంలోని బాల త్రిపుర సుందరి దేవి ఆలయంలోని సందర్శించినారు,పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్వీకరించారు.అలాగే కుర్నాపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ 20 లక్షల వ్యయంతో కూడిన భవన నిర్మాణానికి ఎంపీపీ కె.శ్రీనివాస్ భూమి పూజ చేశారు. అలాగే కుర్నపల్లి గ్రామంలోని పలు సమస్యలు, నిధుల విషయంలోఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమా దృష్టి తీసుకురాగా, వెంటనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, సమస్యలుపరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలియజేశారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల మాధవి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రజిత యాదవ్, ఎంపీపీ. కె.శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఇమ్రాన్ ఖాన్, రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ సంయుక్త కార్యదర్శి అమనుల్లా షరీఫ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు డి.శ్రీరామ్, ఉపసర్పంచ్ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, తాసిల్దార్ ఆకుల శేఖర్, ఎంపీ.ఓ.సుభాష్ చంద్రబోస్,బిఆర్ఎస్ మండల మైనార్టీ అధ్యక్షుడు. బాబర్, ఆసిఫ్, సాదిక్ హుస్సేన్, మంగళ్ పాడ్ సర్పంచ్ బట్టు హనుమాన్లు,కుర్నాపల్లి సర్పంచ్సావిత్రిరవీందర్ గౌడ్, ఎంపీటీసీ వెంకయ్య గారి రామ్ రెడ్డి, పలు గ్రామాల ఎంపీటీసీలు, గ్రామస్తులు తదితరులు. పాల్గొన్నరు.

# స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు



**మెదక్, జనవరి 16 (యదార్థవాది)** జిల్లా ఎస్పీ పి.రోహిణి ప్రియదర్శిని ఐ.పి.యెస్ ఆదేశానుసారం అల్లాదుర్గ్ సర్కిల్ అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్ పరిధి రాంపూర్ గ్రామంలో అల్లాదుర్గ్ సిఐ జార్జ్ ఆద్వర్యంలో,ఎస్సైలు 04 గురు మొత్తం 40మంది పోలీసుల తొ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్లో భాగంగా నిర్వహించితో సుమారు 200 ఇళ్లను సోదాలు చేశారు.అలాగే ఈ కార్యక్రమలో భాగంగా సిసి కెమెరాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ సైబర్ నేరాలపై గ్రామ ప్రజలకు అవగాన కల్పించి సైబర్ నేరగాల వలలో పడవద్దని అప్రమత్తంగా ఉండాలని, 1930 నంబర్ ప్రాముఖ్యత, బాల్య వివాహాల వల్ల నష్టాలు, డయల్ 100 ప్రాముఖ్యత,రోడ్డుప్రమాదాల నివారణ, బాల కార్మిక వ్యవస్థ అంశాలపై అవగాహన కలిగించారు. నంబర్ ప్లేట్ సరిగా లేని,పత్రాలు సరిగాలేని ద్విచక్ర వాహనాలు 27, ఒక ట్రాక్టర్ మొత్తం 28 వాహనాలను అదుపులోకి తీసుకొని అల్లాదుర్గ్ పోలీస్టేషన్కు తీసుకువెళ్లారు. సంబంధిత వాహనాల యజమానులు తమ వాహనాల పత్రాలను చూపించి వాహనాలను తీసుకువెళ్లాలని అన్నారు. నేరాల నిర్మూలన కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని,ప్రజల రక్షణ,ప్రజలకు భద్రత భావం కల్పించడం గురించి,ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు గాని వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం తెలుస్తుందని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేకమైన పనులు చేసి కేసులు నమోదు ఐనట్లయితే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు రాక ఇబ్బంది పడవలసి వస్తుంది అని సూచించారు. ఎవరైనా ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కుకాల్చేసి సమాచారం ఇవ్వాలనితెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అన్నారు. కాలనీలలో మరింత స్వీయరక్షణ కోసంసీసీకెమెరాలను అమర్చుకోవాలని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు.

# అంగన్వాడీ టీచర్లు సస్పెన్షన్

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



**వనపర్తి, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ హెచ్చరించారు. పాన్గల్ అంగన్వాడి కేంద్రం 1,2 టీచర్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహించి గైర్హాజరు జరైనందున ఇద్దరు అంగన్వాడీ టీచర్లను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పాన్గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అంగన్వాడి కేంద్రాలను ఉన్నత పాఠశాలను గురువారం తేజస్ నంద్ లాల్ పవర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దస్త్రాలు పరిశీలించి రోగులకు అందిస్తున్న సేవల గురించి డాక్టర్ హరినాథ్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు.మండల కేంద్రంలోని అంగన్వాడి 1,2, కేంద్రాలను సందర్శించిన సమయంలో టీచర్లు లేక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం పై ఆరా తీశారు. కేంద్రంలో అంగన్వాడి టీచర్లు అందుబాటులో లేకపోవడంతో సస్పెన్షన్ చేశారు. అంగన్వాడీ సెంటర్ 1ఇందిరమ్మ అంగన్వాడీ సెంటర్ 2 శంకరమ్మ టీచర్లను సస్పెండ్ చేశారు.పానగల్ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. పాఠశాల వరండాలో ఉపాధ్యాయులకు సంబంధించిన ద్విచక్ర వాహనాలు పెట్టడాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవ తరగతి విద్యార్థులతో వార్షిక పరీక్షల సన్నద్ధంపై చర్చించారు. ప్రణాళిక బద్ధంగా చదివి ప్రశాంతతతో పరీక్షలు రాయాలని సూచించారు. స్కూల్లో దాదాపు 100 మంది విద్యార్థులు గైర్హాజరు ఉన్నందున ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఆయన వెంట తహసీల్దార్ యేసయ్య, ఎంపిడిఓ నాగేశ్వర్ రెడ్డి, ఎంపివో రఘురాముడు, ఏఈ సత్య తదితరులు ఉన్నారు.

### దాతలు ముందుకు రండి..

# క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు అందించండి

### జిల్లా క్షయ వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవిందర్ యాదవ్



**వికారాబాద్, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** ఎంపీపీ ముద్దప్ప దేశముఖ్ వారి తమ్ముడైన డాక్టర్ మల్లారెడ్డి పదిమంది క్షయ వ్యాధిగ్రస్తులకు, లయన్స్ క్లబ్ వారు పదిమంది క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను జిల్లా క్షయ వ్యాధి నివారణ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవిందర్ యాదవ్ ఆధ్వర్యంలో కోడంగల్ పట్టణంలో అందించారు. ఆరు నెలలకు సరిపడు న్యూట్రిషన్ కిట్లను అందిస్తామని దాతలు తెలిపారు. ఇంకా కొడంగల్ మండలంలోని 25 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు సైతం న్యూట్రిషన్ కిట్లను అందిస్తామని ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిందర్ యాదవ్ మాట్లాడుతూ.. జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు అన్ని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, సమాజం సైతం క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందించాలని వారు కోరారు. క్షయ వ్యాధిగ్రస్తులు నిరుపేదలే అధికంగా ఉన్నారు కావున సమాజం వారికి పోషక విలువలు కలిగిన న్యూట్రిషన్ కిట్లను అందిస్తే క్షయ వ్యాధిగ్రస్తులు త్వరితగతిన ఆరోగ్యవంతులు అవుతారని తద్వారా ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని వారు పేర్కొన్నారు. న్యూట్రిషన్ కిట్లు అందించిన ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్ కి,డాక్టర్ మల్లారెడ్డికి, లయన్స్ క్లబ్ వారికి, డాక్టర్ రవిందర్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఇంకా దాతలు ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి దాసప్ప యాదవ్ పాల్గొన్నారు.

# పోతుగల్లో.. ప్రజా గోస-బిజెపి భరోసా



**ముస్తాబాద్, ఫిబ్రవరి 16(యదార్థ వాది) :** రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గురువారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజా గోస - బిజెపి భరోసా అనే కార్యక్రమం పోతుగల్ బస్టాండ్ ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జి వరి వెంకటేష్ మాట్లాడుతూ బిజెపి సంక్షేమ పథకాలను నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధి,సంక్షేమ పనులను గురించి వివరించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యిందని, భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీకి వెన్నంటి ఉండి అధికారంలోకి వచ్చే విధంగా ఇప్పటి నుండే భాజపా శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో బిజెపికి అవకాశం ఇచ్చి డబల్ ఇంజన్ సర్కార్ వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీ మహిళలకు, కార్మికులకు, కార్మికులకు,బుడుగు బలహీన వర్గాలకు,రైతులకు పెద్ద పీట వేస్తూ ముందుకు వెళ్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు కోడిముంజ శ్రీనివాస్, వంగపెల్లి కనకయ్య, కంచం శ్రీశైలం,కేసుగాని శంకర్, బిజెపి మండల అధ్యక్షుడు కస్తూరి కార్తీక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు జనార్ధన్,టౌన్ ప్రెసిడెంట్ మహేందర్, సీనియర్ నాయకులు హరిబాబు, గూడ బాల్ రెడ్డి, కంచెం ప్రసాద్, కనుకయ్య, బిక్షపతి, మరియు అజయ్,వేణు, కళ్యాణ్, బాలాజీ, అజయ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**ఖమ్మం, ఫిబ్రవరి 16 (యదార్థవాది) :** రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ వివి. పాలెం ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికతనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు ఎన్ని వచ్చాయి, ఎన్ని పంపిణీ చేశారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్స్వయంగా వివి.పాలెంలోని గుగులోతు కృష్ణ ఇంటికి వెళ్లి, వారి ఇంట్లో కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేసుకొని ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు పొందిన వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుగులోతు కృష్ణ కు, గుగులోతు కావేరికి ప్రిస్కిప్షన్ కళ్ళద్దాలు అందినట్లు, వీటితో కంటి చూపు చాలా మెరుగైనట్లు, ఇప్పుడు చక్కగా కనిపిస్తున్నట్లు ఆనందం వెలిబుచ్చారు. జనవరి 18 న ప్రారంభమయిన కంటి వెలుగు కార్యక్రమం 100 పనిదినాల పాటుకొనసాగుతుందని,55బృందాల ద్వారాకార్యక్రమాన్ని నిర్వహిసు న్నట్లు ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకొని, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా.బి.మాలతి, వైద్యాధికారిని డా.సంధ్యారాణి,సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దేవాలయ సభ్యత్వం తీసుకోండి



**బాగ్ అంబర్పేట్, ఫిబ్రవరి 16(యదార్థ వాది)** అంబర్ పేట దేవస్థాన సేవా సమితి, హనుమాన్ బాల బృందం ఆధ్వర్యంలో బాగ్ అంబర్ పేట్ బురుజు గల్లీ హనుమాన్ దేవాలయంలో ఈనెల 18వ తేదీ మహాశివరాత్రి పర్వదినం రోజు కొత్త సభ్యత్వాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎస్. సంజీవచారి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, బస్తినివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభ్యత్వాన్ని స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కంటి వెలుగుపై సమీక్ష జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్



**మదనాపురం, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** మదనాపురం పేద ప్రజలలో వెలుగులు నింపడానికే కంటి వెలుగు పథకాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టారని జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్,మార్కెట్ చైర్మన్ శ్రావణ్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని కర్వేన గ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న రెండవ విడత కంటి వెలుగును మండల నాయకులతో కలిసి పరిశీలించారు. 18 సంవత్సరాల పైబడిన వారందరు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అవసరమైన వారు ఉచితంగా అద్దాలను పొందాలని ప్రజలకు సూచించారు.అనంతరం బాధితులకు ఉచిత అద్దాలను పంపిణి చేశారు.కార్యక్రమంలో మండల ఆరోగ్యవిస్తరణ అధికారి రవీంద్ర గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మండల యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్,గ్రామ అధ్యక్షులు శివ రాములు,రాంచంద్ర నాయక్,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో అల్పాహారం



**ముస్తాబాద్, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండల కేంద్రంలో గురువారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలపదవతరగతి విద్యార్థులకు"సాయంత్రపు అల్పాహారం స్థానిక సర్పంచ్ గాండ్ల సుమతి,జడ్పీటీసీ గుండం నర్సయ్య,సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు ఆరుట్ల రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు యాగండ్ల సంగీత,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో ఆరంభమయిన ఈ అల్పాహారాన్ని విద్యార్థులు తీసుకొని సమయాన్ని వృదా చేయకుండా బాగా చదివి మంచి ఫలితాలు.

## డాక్టర్ల సేవలకు అభినందనలు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ప్రభుత్వానువత్రిలోని జనరల్ సర్జన్గా పనిచేస్తున్న డాక్టర్ దామోదర్ ప్రధాన్ రోగులకు అందిస్తున్న సేవలకు ప్రజల నుండి అభినందనలు తెలుపుచున్నారు. రోగులను తన సొంత బిడ్డ లాగా చూసుకుంటున్న డాక్టర్ దామోదర్ని చమ్మ చింత గ్రామానికి చెందిన నానాజీ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దామోదర్ మాట్లాడుతూ సేవ చేయడానికె తాము ఉన్నామని తెలిపారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు



**మదనాపురం, ఫిబ్రవరి 16 (యదార్థవాది)** మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్కి యూత్ కమిటి సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. దుప్పల్లిలోబాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గురువారం నాటికి సంవత్సరం అయిన సందర్భంగా విగ్రహానికి భారీ పూలమాలలు వేసి మాట్లాడారు.ప్రజాస్వామ్య భారత లౌకిక దేశంలో భారత రాజ్యాంగం ద్వారా ప్రజలందరికి సమాన హక్కులు కల్పించి అన్ని వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి చేశారని వెల్లడించారు. కార్యక్రమంలో సభ్యులు లక్ష్మి నారాయణ,విజయ్, నాగరాజు, యోగేందర్, మాసన్న, సాయన్న, అంజి, విమలన్న,మాసన్న తదితరులు పాల్గొన్నారు.

